

**ఆశీర్వదించండి :** నిర్మల్‌లో ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన అశేష జనవాహినికి నమస్కరిస్తున్న సీఎం కేసీఆర్

**అధినేతకు అల్లోల స్వాగతం**

నిర్మల్‌లో ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మంత్రి అల్లోల

నిర్మల్‌లో ప్రజా ఆశీర్వాద సభా వేదికపై నుంచి అభివాదం చేస్తున్న ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్

# ప్రభంజనం

## నిర్మల్‌లో ప్రజా ఆశీర్వాద సభ సూపర్ సక్సెస్

- స్వచ్ఛందంగా తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులు, ప్రజలు
- గులాబీ వనాన్ని తలపించిన జిల్లా కేంద్రం
- సీఎం కేసీఆర్ ప్రసంగిస్తున్నంత సేపు కేరింతలు
- శ్రేణుల్లో నూతనోత్తేజం.. మరింత పెరిగిన గ్రాఫ్
- ఆటా.. పాటలతో హోరెత్తించిన మధుప్రియ
- ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన మంత్రి అల్లోల

**నిర్మల్, నవంబర్ 2(నమస్తే తెలంగాణ) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన బీఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభ జన ప్రభంజనాన్ని తలపించింది. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చూసేందుకు.. కారు గుర్తుకు మద్దతు ప్రకటించేందుకు నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల నుంచి వేలాదిగా తరలిరాగా.. సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. నిర్మల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఆ పార్టీ శ్రేణులు ఆశించిన దానికంటే రెట్టింపు ఉత్సాహంతో 50 వేలకు పైగా జనం పోటెత్తడంతో పట్టణం గులాబీ వనాన్ని తలపించింది. సీఎం కేసీఆర్ ఈ పదేండ్లలో చేపట్టిన ప్రగతిని వివరిస్తున్నంత సేపు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. మంత్రి అల్లోల గురించి ప్రస్తావించిన ప్రతిసారి 'నిర్మల్ టైగర్ ఐకే రెడ్డి' అంటూ నినాదాలతో హోరెత్తించారు. సీఎం కేసీఆర్ సభకు వచ్చిన జనం నుంచి సమాధానాలు రాబట్టడం హైలెట్‌గా నిలిచింది.. రైతుబంధు దుబారానా.. అని కేసీఆర్ ప్రశ్నిస్తే కాదంటూ, రైతుబంధు ఉండాలా.. వద్దా అంటే ఉండాలంటూ, కరెంట్ మూడు గంటలు సరిపోతదా అంటే.. వద్దు 24 గంటలు కావాలంటూ, ధరణి ఉండాలా.. పోవాలా అంటే ఉండాలంటూ స్పందించారు. కాగా, సీఎం కేసీఆర్ రాక శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపింది. బీఆర్‌ఎస్ గ్రాఫ్ మరింత పెరిగింది. సభను సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అశేషజన వాహిని చూసిన సీఎం కేసీఆర్ సంతోషం వ్యక్తం చేశారని ఆయన చెప్పారు.

### ఆటా.. పాటల హోరు..

నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రచార సభలో తెలంగాణ కళాకారులు ఆటా.. పాటలతో హోరెత్తించారు. ప్రముఖ గాయని మధుప్రియ ఆధ్వర్యంలో కళాకారులు ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలపై పాటల ద్వారా వివరించారు. రామక పాట పాడుతున్నంత సేపు మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా డ్యాన్సులు చేస్తూ కనిపించారు. గులాబీల జెండలమ్మ.. అనే పదం వచ్చిన ప్రతిసారి మెడలో ఉన్న కండువాలు తీసి వాటిని గాలిలో ఊపుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు.

నిర్మల్ సభలో సీఎం కేసీఆర్ మాట్లాతుండగా మొబైల్‌లో చిత్రీకరిస్తున్న యువతి





**అధినేత స్పీచ్.. అల్లోల అభివందనం**

నిర్మల్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతుండగా నమస్కరిస్తున్న మంత్రి అల్లోల



**అపూర్వ.. స్వాగతం**

నిర్మల్ సభా వేదికపైకి వస్తున్న సీఎం కేసీఆర్‌కు నమస్కరిస్తూ స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థులు అనిల్, జాన్సన్



**జెండా ఊపి.. జై కొట్టి**

నిర్మల్‌లో ప్రజా ఆశీర్వాద సభలో గులాబీ జెండా ఊపుతూ జై కొడుతున్న అల్లోల కుటుంబ సభ్యులు



**ఆశీర్వాద సభకు అడుగులు కలిపి**

నిర్మల్‌లో ప్రజా ఆశీర్వాద సభకు తరలివస్తున్న శ్రేణులు, ప్రజలు

**కేసీఆర్ తాత వచ్చిండు**

నిర్మల్ సభకు సీఎం కేసీఆర్ రావడంతో ఆసక్తిగా చూస్తున్న బాలుడు

